Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

సోమవారం, 01 జూలై 2024

పేజీలు : 02

## దండోరా రజతోత్సవ వేడుకలు విజయవంతం చేయాలి.

బోధన్, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్

జులై 7వ తేదీన హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో నిర్వహించే దండోరా రజతోత్సవ వేడుకలను ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని టీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు విద్యాసాగర్ ఆదివారం సాలూర మండల కేంద్రంలోని జగ్జీవన్ రాం విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన దండోర రజదోత్సవ వేడుకల కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జులై 7వ తేదీన హైదరాబాద్ రవీంద్రభారతిలో రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు హాజరవుతున్నారని తెలిపారు. కావున నిజామాబాద్ జిల్లాలోని అన్ని మండలాల నుండి ఎంఆర్పిఎస్ మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు లింబూరి లక్ష్మణ్, మందర్న నాగురావ్, చంటి, సుభాష్, నాగురావు, మైనార్టీ నాయకులు గౌస్ తదితరులు పాల్గొన్నారు.



## తండ్రి జ్ఞాపకార్థం శీతల శవపేటిక అందజేత.

బీర్కూర్, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్

తండ్రి జ్ఞాపకార్థం బీర్కూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటప్పయ్య క్యాంపుకు చెందిన మన్నం కిశోర్ బాబు తన తండ్రి ప్రభాకర్ రావు జ్ఞాపకార్థం రూ.75 వేలు విలువ గల శీతల శవ పేటిక ను బీర్కూర్ లయన్స్ క్లబ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో విఠ్ఠల్, సంతోష్, గాలయ్య, రమేశ్, సాయి కృష్ణ ఉన్నారు.




## డి. శ్రీనివాస్ మరణం కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు

### సీఎం రేవంత్ రెడ్డి



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో
జూన్ 30, సూర్య మేజర్ న్యూస్

కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తగా చేరి అత్యున్నత పీసీసీ అధ్యక్ష పదవిని మూడు సార్లు విజయవంతంగా నిర్వహించిన ధర్మపురి శ్రీనివాస్ మరణం కాంగ్రెస్ పార్టీ ఒక నిబద్ధత గల నాయకున్ని కోల్పోయిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ధర్మపురి శ్రీనివాస్ భౌతికకాయానికి సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మరికొంతమంది కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ధర్మపురి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.... పీసీసీ అధ్యక్షుడుగా 2004లో కాంగ్రెస్ అధికారంలోకి ఆనాడు మహాకూటమి ఏర్పాటులో రాజకీయ శక్తులను ఏకీకరణలో డీఎస్ ఎంతో కృషి చేశారు అన్నారు. 2009లోనూ డీఎస్ సారథ్యంలో కాంగ్రెస్ మళ్ళీ అధికారంలోకి వచ్చింది అని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను సోనియాగాంధీకి చెప్పడంలో డిఎస్ పాత్ర మరువలేనిదని అన్నారు. డీఎస్ చొరవతోనే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుపై సోనియా గాంధీ కరీంనగర్ లో ప్రకటన చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. విద్యార్థి నాయకుడి స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగిన వ్యక్తి డీఎస్ అని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ లా గాంధీ కుటుంబానికి ధర్మపురి శ్రీనివాస్ వీర విధేయుడిగా ఉన్నారని తెలిపారు. డీఎస్ కొంతకాలం కాంగ్రెస్ పార్టీకి దూరమైనా పార్లమెంట్ లో డీఎస్ ను సోనియాగాంధీ ఆప్యాయంగా పలకరించేవారు అని దానికి తానే ప్రత్యక్ష సాక్షి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి డిఎస్ మళ్ళీ వస్తానని తనను సంప్రదించారని అప్పుడు మీకు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఏమైనా పదవులు కావాలని అడిగితే పదవులపై తనకు ఎప్పుడూ ఆశ లేదని డీఎస్ అనేవారు అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీలో అంచలంచలు ఎదిగిన విశ్వాసంతో తానుచనిపోయినపుడు తనపై కాంగ్రెస్ జెండా కప్పాలని డీఎస్ కోరిక అని చెప్పారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దురదృష్టకర పరిస్థితులలో శనివారం డిఎస్ హఠాన్మరణం విషయం తెలిసి కాంగ్రెస్ కు చెందిన ముఖ్య నాయకులను పంపి వారి పార్థివదేహం పై కాంగ్రెస్ జెండాను ఉంచి వారి కోరిక తీర్చాము అన్నారు.

డీఎస్ కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేశారు. ఆయన కుటుంబానికి కాంగ్రెస్ అండగా నిలబడుతుంది అన్నారు. డీఎస్ మరణం విషయం తెలిసి కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ తన సంతాపాన్ని తెలిపారని, పార్లమెంట్ సమావేశాల్లో బిజీగా ఉన్న రాహుల్ గాంధీ త్వరలోనే తన సంతాప సందేశాన్ని తెలుపుతారన్నారు. ధర్మపురి శ్రీనివాస్ రాష్ట్ర మంత్రిగా ప్రజలకు చేసిన సేవలను గుర్తిస్తూ కాంగ్రెస్ పార్టీ అందుకే ఆయన అంత్యక్రియలను అధికారులు లాంఛనాలతో చేయాలని సి ఎస్ ను ఆదేశించినట్టు రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ధర్మపురి శ్రీనివాస్ అంత్యక్రియలు పూర్తి అయిన తర్వాత వారి కుటుంబ సభ్యులను సెక్రటరీ కి పిలిపించుకొని వారి కుటుంబ సభ్యులతో చర్చించి డీఎస్ జ్ఞాపకార్థం ఏం చేయాలో నిర్ణయం తీసుకుంటాం అన్నారు. డీఎస్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఏ ఐ సి సి నాయకులు మధుయాష్కి గౌడ్, వి హనుమంతరావు, ఎమ్మెల్సీలు జీవన్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ లతోపాటు ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి డాక్టర్ భూపతి రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ రాష్ట్ర సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నగర అధ్యక్షులు కేశవ వేణు నాయకులు ముప్పగంగారెడ్డి, జావిద్రక్రం తదితరులు ఉన్నారు.

## డిఎస్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు: డిసిసి ఉపాధ్యక్షుడు



బిక్కనూర్, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడు, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక నాయకులతో కలిసి నిజామాబాద్ వెళ్లి డి శ్రీనివాస్ పార్థివ దేహం పై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. రాజకీయాలలో అజాతశత్రువు ధర్మపురి శ్రీనివాస్ అని, స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కి డి శ్రీనివాస్, షబ్బీర్ అలీ లు రెండు భుజాలుగా పనిచేసే అప్పట్లో రెండుసార్లు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని గుర్తు చేశారు. ధర్మపురి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను ఎప్పటికీ మరువవమన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఛత్రపతి శివాజీని అందరూ ఆదర్శంగా తీసుకోవాలి.

### లాడేగాంలో ఘనంగా శివాజీ విగ్రహావిష్కరణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 30
పౌరులంతా ఛత్రపతి శివాజీ వీరత్వాన్ని అందిపుచ్చుకొని నవ సమాజ నిర్మాణానికి పాటు పడాలని లాడేగాం గ్రామ పెద్దలు అన్నారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ జుక్కల్ మండలంలో గల లాడేగాంలో ఆదివారం నాడు శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. తొలుత గ్రామస్తులు డప్పుచప్పుళ్లతో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం చేసిన సమావేశంలో గ్రామ పెద్దలు మాట్లాడారు. శివాజీ యుద్ధ నైపుణ్యం, పరిపాలన ఆదర్శమని కొనియాడారు. ధైర్యసాహసాలకు మారు పేరు ఛత్రపతి శివాజీ అని గుర్తుచేశారు. మత సామరస్యాన్ని చాటారని తెలిపారు. విగ్రహ ఏర్పాటుకు కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరీ కృషి ఉందని పేర్కొన్నారు. ప్రజలే ప్రభువులుగా పాలన సాగిందన్నారు. శివాజీ ఎన్నో యుద్ధాలు చేసినా హింసను ప్రోత్సహించలేదన్నారు. పవిత్ర స్థలాలను ధ్వంసం చేయలేదన్నారు. కార్యక్రమంలో శివాజీ పటేల్, రాజశేఖర్ పటేల్, తానాజీ పటేల్, ప్రశాంత్ పటేల్, కునాల్ పటేల్, అజింక్ పటేల్ మరియు విష్ణు, బాలాజీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బీజేపీ నాయకులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్
భారత ప్రధాని నరేంద్ర మోదీ మూడవ సారి ప్రధానమంత్రి అయిన తరువాత నిర్వహించిన మొదటి మన్ కి బాత్ కార్యక్రమాన్ని కామారెడ్డి పట్టణంలోని 249 వ పోలింగ్ బూత్ లో మోదీ ప్రసంగాన్ని బీజేపీ నాయకులు వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ., భారత ప్రధాని నరేంద్ర మోది ప్రతి నెల నాల్గవ ఆదివారం నిర్వహించే మన్ కి బాత్ కార్యక్రమం 111 వారాల నుండి నిర్విరామంగా కొనసాగుతుందని, ఎన్నికల కోడ్ కారణంగా కొన్ని నెలల విరామం అనంతరం మూడవ సారి ప్రధాని గా భాద్యతలు చేపట్టిన తరువాత మొదటి సారి ఈ రోజు మన్ కి బాత్ కార్యక్రమం నిర్వహించారు అని, ఇందులో యోగా దినోత్సవం గురించి, భారత సంస్కృతి అంతర్జాతీయంగా కువైట్ లాంటి దేశాలలో ప్రాచుర్యం పొందటం గురించి, ఈ మధ్య భారత్ తరుపున భారత ఆటగాళ్లు కనబర్చిన ప్రతిభ గురించి, స్వదేశీ ఉత్పత్తు లకు అంతర్జాతీయంగా పెరిగిన డిమాండ్ గురించి, పర్యావరణ పరిరక్షణ గురించి ఇలా ఎన్నో అమూల్యమైన విషయాలు మన్ కి బాత్ లో మోది ప్రస్తావించారు అని అన్నారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ లక్మరెడ్డి, నాయకులు శ్రీధర్ రెడ్డి, నంది వేణు, సంతోష్ రెడ్డి, రాజేష్, భరత్, రాజ గోపాల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు



## ముగ్గురు సెల్ఫోన్ బాధితులకు తమ సెల్ ఫోన్లను అప్పగించిన బిచ్కుంద ఎస్సై మోహన్ రెడ్డి

బిచ్కుంద, సూర్య మేజర్ న్యూస్, జోన్ 30
బిచ్కుంద మండల పరిధిలోని స్థానిక పోలీస్ స్టేషన్లో సిబ్బందికి పలువురు బాధితులు తమ సెల్ ఫోన్లు పోగొట్టుకున్న విషయంలో నమోదైన కేసుల పరిష్కారంలో భాగంగా కేసులు నమోదయిర్ ద్వారా రికవరీ చేయబడిన ముగ్గురు బాధితులకు సంబంధించిన సెల్ఫోన్లను స్థానిక ఎస్సై మోహన్ రెడ్డి అందజేశారు. బాధితుల్లో భాగంగా బిచ్కుంద మండలానికి చెందిన రవి, ఇంద్ర రామ్ లు ఇద్దరు ఉండగా పొరుగు మండలమైన పెద్ద కొడప్గల్ కు చెందిన సురేష్ అనే బాధితులకు స్వయాన ప్రత్యక్షంగా అప్పగించారు.




## పోడు భూములకు, కౌలు రైతులకు రైతు భరోసా అందించాలి

బిక్కనూర్, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్
రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందజేసే పెట్టుబడి సహాయాన్ని 10 ఎకరాల లోపు రైతులకు, పోడు భూములు ఉన్న రైతులకు, కౌలు రైతులకు చెల్లించాలని మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామ రైతులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఆదివారం స్థానిక రైతు వేదికలో సింగిల్ విండో సొసైటీ చైర్మన్ బాలాగోని రాజ గౌడ్ ఆధ్వర్యంలో రైతు భరోసా పై రైతుల నుండి అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ కో ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్టర్ వెంకట్ రెడ్డి హాజరై రైతుల సలహాలు సూచనలు పరిగణలోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు ఐదు ఎకరాలకు మాత్రమే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని, మరికొందరు 10 ఎకరాలలు వారికి, అందులో పంటలు పండించే వారికి మాత్రమే రైతు భరోసా డబ్బులను జమ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కోడూరి సాయ గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ గుడిసె విట్టల్, మండల వ్యవసాయ అధికారిని రాధా, మానిటరింగ్ ఆఫీసర్ సురేష్, సొసైటీ సీఈఓ మోహన్ గౌడ్, సొసైటీ డైరెక్టర్లు, రైతులు ప్రజాసంఖ్యలో పాల్గొన్నారు.

